


**అమల్లోకి ఎన్నికల ప్రవర్తనా నియమావళి**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 01 అక్టోబరు , 2025 | పేజీలు : 06


# బిఆర్‌ఎస్ ప్రజలకు బాకీపడింది...

### రూ.2 లక్షల కోట్ల వరకు దోచుకున్నారు
### తెలంగాణ టూరిజం సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్‌ఎస్ ప్రజలకు ఎంతో బాకీపడి ఉందని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ అధ్యక్షులు మాజీ సిఎం కేసీఆర్ రూ.2లక్షల కోట్లు దోచుకు న్నారని చెప్పారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడారు. గత నాలుగు రోజుల క్రితం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలకు భయప డిందంటూ బాకీ కార్డు పేరుతో కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయడంపై ఆయన స్పందించారు. ప్రజలకు తమ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశా మని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణ మాఫీ, రైతుబంధు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు రూ.500 బోనస్, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత పదేండ్ల పాలనలో బిఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏదీ కూడా పూర్తిస్థా యిలో ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, రైతు రుణమాఫీ, దళితులకు 3 ఎక రాల భూమి, కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్య, దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీలు ఏమ య్యాయని నిలదీశారు. సూర్యాపేట నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా పనిచే సిన జగదీష్‌రెడ్డి కాళ్ళకు స్లిప్పర్లు కూడా సరిగ్గా లేని స్థితి నుండి వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటూ పోతే హరీష్‌రావు, కేటీఆర్, కవిత, సంతోష్ రావులు వేల కోట్ల ప్రజల సొమ్మును దోచుకు తిన్నారని వారే ప్రజలకు బాకీ పడి ఉన్నారని అన్నారు. దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుంటుపడిపోగా ఆర్థిక వనరు లను సమకూర్చుకొని తాము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే కాకుండా అనేక సంక్షేమ కార్యక్ర మాలు తమ సిఎం రేవంత్ రెడ్డి ముందుకు తీసుకె ళ్తున్నారని చెప్పారు. గ్రామాలలో టిఆర్‌ఎస్ నాయ కులు బాకీ కార్డులంటూ తిరగడాన్ని ఆయన ఖండించారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బిసిలకు రిజర్వేష న్లను అమలు చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వాని దేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొ రేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు రెండు గిన్నిస్ బుక్‌లోకి ఎక్కడం హర్షనీయమన్నారు. ప్రపంచ అందాల పోటీలు నిర్వహించి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చూపిన ఘ నత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు డాక్టర్ వూర రా మ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంక న్న, జ్యోతికరుణాకర్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాసు దేవేందర్, నాయ కులు సైదిరెడ్డి పాల్గొన్నారు.



## విజయదశమి అందరికీ విజయం చేకూర్చాలి
### నల్లగొండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** విజయదశమి సందర్భంగా ప్రజలందరికీ అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలనిజిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ ఆ కాంక్షించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో జిల్లా ఎస్‌పి ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. అనంతరం దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లా డుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రమేష్,ఎస్‌బి సిఐ రాము,టు టౌన్ సిఐ రాఘువరావు,ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, ఆర్‌ఐలు సంతోష్,సూరపు నాయుడు,శ్రీను,హరిబాబు,ఆర్‌ఎస్‌ఐలు కల్యాణ్ రాజ్, రాజీవ్,అఖిల్,సాయి రామ్, సంతోష్,శ్రావణి పాల్గొన్నారు.

## గాంధీ జయంతి నాడు మాంసాహార షాప్‌లు బంద్ చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలో మటన్, చికెన్, చేపల షాప్‌లను బంద్ చేయాలని మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డి అన్నారు. ఇట్టి విషయమై పట్ట ణంలోని మటన్, చికెన్, చేపలు, హోటల్స్, బార్స్, రెస్టారెంట్ వారికి నో టీ సులు జారీ చేశామన్నారు. సంబంధిత షాపుల యజమానులు ఎవరైన మాంసాహారం అమ్మిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఎన్నికలను నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో జడ్ పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేం దుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలి పారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవ ర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్‌పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతిపాదించడం జరిగిం దని , మొదటి విడతన నల్లగొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి18 , రెండవ విడతన చండూరు ,మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్‌పి టిసి, ఎంపిటిసిల ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదిం చినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదించగా, మొదటి విడతన నల్లగొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు,రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవర కొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ ప్రకారం ఎన్నికలు జరిగే ప్రాంతాలలో రాజకీయ పార్టీల మీటింగులు, ర్యాలీలు పర్మిషన్ లేకుండా చేయరాదని తెలిపారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయ రాదని, సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రసారం చేయరాదని సంబంధిత రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జడ్‌పి సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,రాజకీయ పార్టీల ప్రతినిధులు గుమ్మల మోహన్ రెడ్డి, మాధవరెడ్డి,పి.నర్సిరెడ్డి,లింగ స్వామి,యాదగిరి, అహ్మద్, అద్దంకి రవి తదితరులు ఉన్నారు.

### తప్పులు దొర్లకుండా ఎన్నికలను నిర్వహించాలి

**ఎలాంటి తప్పులు దొర్ల-కుండా జడ్‌పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని** మంగళవారం ఆమె జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసి డింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పిఓ హాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు.పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్ర త్తగా పరిశీలించాలని అన్నారు.ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులం దరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నియమ, నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ అధికారి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**ప్రజాపక్షం/నూతనకల్** : ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో శరన్నవరాత్రులలో భాగంగా బజరంగ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మీర్ సికిందర్, మాజీ వార్డ్ మెంబర్ రవి యాదవ్, అవిలయ్య, అంజిబాబు, బండపల్లి మహేష్, శ్రీను, ఎన్ఎస్‌యుఐ అశోక్, బజరంగ్‌దళ్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు తొలగింపు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్‌తో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది వివిధ పార్టీలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మంగళవారం తొలగించారు.

## వృత్తి విద్యపై విద్యార్థులకు ఇంటర్న్ షిప్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దసరా సెలవులలో భాగంగా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ వృత్తి విద్యపై నేరేడుగొమ్ము మండల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు మండల కేంద్రంలోని హరిక ఫోటో స్టూడియో, విడియో గ్రాఫిక్స్ షాపులో ఈనెల 21వ తేది నుండి 30వ తేది వరకు 80 గంటల ఇంటర్న్ షిప్‌ను ఇచ్చారు. ట్రైనర్ భార్గవి, ప్రిన్సిపల్ శిరీష మాట్లాడుతూ విద్యార్థులు వారి వృత్తి విద్యలో ప్రతిభ కనబరిచి ఉన్నతంగా రాణించాలని అన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిక డిజిటల్ ఫోటో స్టూడియో అండ్ గ్రాఫిక్స్ ప్రొఫైటర్ గంధం సురేష్, గ్రాఫిక్స్ ట్రైనర్ నవకాంత్, జానీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అంత్యక్రియల ప్లాట్ ఫార్మ్స్‌ను పెంచాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువుకు ఆనుకొని ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియల ప్లాట్‌ఫార్మ్స్, వైకుంఠ రథాలను పెంచి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఉన్న ఐదెకరాల పాత స్మశాన వాటిక స్థలంలోనే కేంద్రం ఇచ్చిన అమృత్ సిటి నిధులతో కొత్తగా స్మశానవాటిక నిర్మాణం చేయడం జరిగిందన్నారు. పాత స్మశాన వాటికలో అంత్యక్రియల కోసం ఆరు ఉండగా, ప్రస్తుతం మూడు మాత్రమే నిర్మించారన్నారు. గతంలో సూర్యాపేటలో 2 లక్షల జనాభా ఉండగా ప్రస్తుతం 10 విలీన గ్రామాలు కలవడంతో పట్టణ జనాభా సుమారు రెండున్నర లక్షలకు పెరిగిందని తెలిపారు. హిందూ సాంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలైన 3, 5 వ రోజుల్లో అస్థికలు, బూడిదను ఎత్తిపోస్తారని అప్పటి వరకు ప్లాట్ ఫామ్స్ ఖాళీ కావన్నారు. కాబట్టి అదనంగా 5 ప్లాట్ ఫామ్స్ నిర్మించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపా రు. అదేవిధంగా మున్సిపాలిటి నుంచి ఒకే వైకుంఠ రథం ఉండడంతో ఒకే రోజు రెండు, మూడు మరణాలు జరిగితే ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ, రాష్ట్ర వానరసేన అధ్యక్షులు మహేశ్వరం రవిచంద్ర, జుట్టుకొండ అజయ్‌కుమార్ ఉన్నారు.

## అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు పిలుపునిచ్చారు. పట్టణంలోని రెడ్డి కాలనీలోగల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేములపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. పార్టీ తరుపున ఎవరిని అభ్యర్థిగా నియమించినా అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని తెలిపారు. ఈ ఎన్నికల నుంచి గ్రామా, మండల స్థాయిలో ఎటువంటి గ్రూపు, వర్గాలు లేకుండా పనిచేసి అత్యధిక సంఖ్యలో మన పార్టీ అభ్యర్థులు విజేతలవడానికి కష్టపడాలని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గ్రామాల్లో అందరికి అందించాలని అన్నారు. కార్యక్రమంలో నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, కట్టా మల్లేష్‌గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, పేరాల కృపాకర్‌రావు, నంద్యాల శ్రీరాంరెడ్డి, అమిరెడ్డి శేఖర్‌రెడ్డి, మేక రవి, పేరాల గురువారావు, దేవరాజ్, రేగూరి రాము, గురవయ్య పాల్గొన్నారు.



## అన్ని దానాలకెల్లా అన్నదానం గొప్పది



**ప్రజాపక్షం/సూర్యాపేట** : అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పదని ఎస్ఎస్ఆర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్ 18 వార్డులో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మ విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమగాని రమణయ్య, కమల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎస్ఎస్ఆర్ ప్రసాద్ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. భగవంతుని ఆరాధనలో భాగంగా పేదలు, అవసరమైన వారికి తిండి అందించడం ఎంతో పుణ్యఫలదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత వరకు ఇటువంటి కార్యాక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్కూరి వెంకట్‌రెడ్డి, కమిటి సభ్యులు సాయికుమార్, రూప్‌నాథ్, నగేష్, గోపి, సందీప్, మహేష్, నరేష్, వినయ్, నవీన్, భక్తులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : పర్యావరణాన్ని భవితరాల కోసం మనమే రక్షించుకోవాలని వివేక ఫౌండేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి అన్నారు. పట్టణంలోని జిఎంఆర్ టౌన్‌షిప్‌లో కమిటి వారు పెట్టిన బతుకమ్మ పోటీలలో ఎలాంటి రంగులు అద్దకుండా, ప్రకృతి సిద్ధమైన పువ్వులు, ఆకులతో తయారు చేసిన బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను, ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాసులను ఉపయోగించి క్యాన్సర్ బారిన పడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు చింతరెడ్డి రామలింగారెడ్డి, నామాల వీరయ్య, మహిళలు పాల్గొన్నారు.





## పదవీ విరమణ సహజం

**ప్రజాపక్షం/నూతనకల్** : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని తహశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మైనం రామచంద్రయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. ఉద్యోగ విరమణ పొందిన వారు సమాజ సేవలో ముందుండాలని అన్నారు. అనంతరం రామచంద్రయ్య వరలక్ష్మి దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ వంశీరాజ్, సర్వేయర్ శైలజ, ఆర్ఐ హసన్ మహ్మద్, శిరగాని సందీప్, జటంగి సందీప్, జిపిఓలు హుస్సేన్, నరసింహారావు, అనిల్ పాల్గొన్నారు.



## ప్రిసీడింగ్ అధికారులకు శిక్షణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వచ్చే నెల నుంచి జరగనున్న గ్రామ పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబందించి మంగళవారం పట్టణంలో ఎస్‌వీ గార్డెన్స్‌లో ప్రిసీడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరి శర్మ, తహసీల్దార్ సురేష్‌కుమార్‌లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన పెంచుకోని ఎన్నికలను ప్రశాంతంగా, ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇస్తున్నామని అన్నారు. దీన్ని ప్రిసీడింగ్ అధికారులు సద్వినియోగం చేసుకోని బ్యాలెట్ బాక్స్‌లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇస్తున్నామన్నారు. డీఎల్‌పీవో రాఘవరావు, ఎంఈవో బాలు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎర్రజెండాకు ప్రజలు మద్దతుగా నిలిచి సీపీఎం పార్టీ అభ్యర్థులు గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన రిజర్వేషన్ కేటాయింపులో అవకతవకలు జరిగాయని వాటిని సవరించాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్చంద్ర, రవినాయక్, వినోద్‌నాయక్, శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, రెమిడాల పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, సీతారాములు, పాండు, అయూబ్, రామ్మూర్తి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు అయిన సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మండల కేంద్రంలోని శ్రీ అష్టలక్ష్మి శ్రీచక్ర శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం, శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో, శివజ్యోతి నగర్‌లో ఆడ పడుచులు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో వివిధ ఆకృతులలో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి ఆట,పాటలతో బతుకమ్మ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. అందంగా వివిధ ఆకృతులతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చిన ఆడపడుచులకు బహుమతులు అందజేశారు. చిన్నా, పెద్దలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు.

## మాంసం అమ్మకాలు జరిపితే కేసులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలో మాంసం అమ్మకాలు జరిపిన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయనున్నట్లు పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని చికెన్, మటన్ షాపుల యజమానుదారులు తప్పకుండా తమ దుకాణాలను ఒక రోజు మూసి వేసి సహకరించాలని కోరారు.

## నూతన ఎంపిడిఒగా చండీరాణి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల నూతన ఎంపిడివోగా చండీరాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపిడివోగా విధులు నిర్వహించిన దేవేందర్‌రావు బదిలీపై అడ్డగూడూరు కు వెళ్ళగా, జిల్లా కేంద్రంలో డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న చండీరాణి బదిలీపై గుండాల ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించారు.

## బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆల్వాల రవి, ఐ క్యూ ఎస్ డైరెక్టర్ మిర్యాల రమేష్, ఏఆర్ మాధవి,సిబ్బంది ప్రగతి, ఉమా, నిర్మల,సునీత,సరిత,శంకర్ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ




**ప్రజాపక్షం/మర్రిగూడ:** గ్రామపంచాయతీ ఎంపిటిసి,జడ్‌పిటిసి రెండవ సాధారణ ఎన్నికల కోసం మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ఉదావత్ లచ్చిరాం,బాల్ది రజినీ కాంత్ లు ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ గౌరవనీయులు మునయ్య, ఎంపీఓ రవికుమార్, మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్,డిఎల్‌పిఓ శంకర్ నాయక్ ప్రిసైడింగ్ అధికారులకు ముఖ్య సూచనలు చేశారు.

## జగిని వారి బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణంలో పదిహేను బతుకమ్మ సెంటర్ లలో మహిళలు ప్రోహోత్సవంగా జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్య శాల తరపున బహుమతులు అందజేశారు.మహిళలు ఉత్సాహముతో అతి పెద్ద బతుకమ్మలు పేర్చి తెచ్చినారు,భక్తి శ్రద్ధలతో యువతలు,పెద్దవారు అందరూ బతుకమ్మల ముందు కొలహాలముగా భజనలతో జరుపుకుంటున్నారు.మహిళ లను ప్రోత్సాహించడం కోసం హిందూ పండుగలు అంతరించి పోకుండా ఉండేందుకు ఈ బహుమతులు ప్రోత్సహకరముగా ఇవ్వటం ఆనావ యితీగా చేస్తున్నాం అని జగిని వెంకన్నతెలిపారు.



## ఎన్నికల నగారా మోగడంతో.... మూసుకున్న రాజకీయ రంగులు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** స్థానిక సంస్థ ల ఎన్నికల నగారా మోగడంతో మండలంలో అన్ని రాజకీయ పార్టీల రంగులకు ముసుగులతో కమ్మేశారు. ఏ ఎన్నికలైన నిర్వహించే ముందు ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేస్తుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీల జెండాలను గాని, నేతల విగ్రహాలను కానీ కనిపించకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది ముసుగులు వేయడం జరుగుతుంది. ఓటర్లను బలోపేతానికి ప్రభావితం చేస్తాయన్న ఉద్దేశ్యం తో ఎన్నికల సంఘం ఈ నిబంధన ను తీసుకురావడంతో గ్రామాల్లో గాని, పట్టణాల్లో గాని రాజకీయ పార్టీల జెండాలను, రాజకీయ నాయకుల విగ్రహాలు ను అదేవిధంగా గోడ మీద రాతలను కూడా కనిపించకుండా ముసుగు వేయడం లేదా తుడుపేయడం చేస్తున్నారు. ఈ సన్నివేశం మండలం పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఈ దృశ్యం చోటుచేసుకుంది.

## నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం



**ప్రజాపక్షం/చండూరు:** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అరుణ దంపతులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 22వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు,అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కోడి ప్రీతి, కోడి శృతి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సమాజ స్థాపనకు ముందుకు రావాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెంది ఆధునీక పరిజ్ఞానాన్ని సంతరించుకోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వాడుకుంటున్న నేటితరంలో కూడా ఇంకా సమాజంలో మూఢ నమ్మకాలు ఛాందసభావాలు రోజురోజుకు పెరిగిపోతుండడం భాదాకరమని వీటిని రూపుమాపడానికి వివిధ సంఘాలు స్వచ్ఛందంగా శాస్త్రీయ సమాజం నిర్మించడంలో జన విజ్ఞాన వేదికకు తోడ్పాటు అందించాలని జేవీవీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెలమల రాజేశ్వర్, రాజాలు కోరారు. మంగళవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సంఘం పటిష్టతకు, నిర్మాణానికి ఆయన తగు సూచనలు చేశారు. మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం తీసుకురావాలని అన్నారు. జిల్లా కమిటీ వేసవికాలంలో 40రోజుల పాటు చలివేంద్రం ఏర్పాటు చేయడం రాష్ట్రానికి గర్వ కారణమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, రాపెల్, కోలా శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, విమల, పాదూరి రమణరెడ్డి, కృష్ణమూర్తి, కోటిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, భద్రయ్య, చినవెంకన్న, అమరయ్య, వెంకటేశ్వర్లు, మధుసూదన్, రఘు, నగేష్, సుధాకర్, కోకిల, హరి, చంద్రారెడ్డి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## చెన్న కిష్టయ్యకు అయోధ్య రెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలో శుశ్రుత వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య తల్లి సోమవారం మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, మాజీ జెడ్పిటీసీ బోరెడ్డి జ్యోతిలు చెన్న కిష్టయ్య నివాసంలో ఆయనను, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్ని పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలం జమ్మాపూరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. ఇండ్ల నిర్మాణాల పనులు వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/దేవరకొండ;** మండలంలోని వద్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మటికతండాకు చెందిన రాత్లావత్ భాస్కర్, రాత్లావత్ వినోద్ దసరా పండుగ సామాగ్రి తీసుకొని చింతపల్లి నుండి మటిక తండాకు వస్తున్న క్రమంలో నసర్లపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ తండాకు వెళ్ళి మృతుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మైనంపల్లి బండమీదితండాకు చెందిన సబావత్ రవి నాయక్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని తండాకు వెళ్ళి రవినాయక్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల నూనెగూడెం గ్రామంలో మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎస్బిఐ మేనేజర్ సుద్దాల స్వానీత ఆదేశాల మేరకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు వెళ్ళి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, బ్యాంక్ సిబ్బంది నవీన్, గంగాధర్, రాజమల్లు, గిరిబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి బోనాలు అగ్నిగుండాలు

**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాడుగుల పల్లి మండలం అభంగాపురం గ్రామంలో దుర్గామాతకు గ్రామస్తులు బోనాలు సమర్పించారు. మంగళవారం బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతకు గ్రామస్తులు ఇంటింటా బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా మేళ తాళాలు కోలాటాలు నృత్యాలతో బోనాలు ప్రధాన వీధుల గుండా ఆటపాటలతో తిరుగుతూ అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయాల ఎదుట నిమ్మకాయలతో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకొని, అగ్నిగుండాల ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గాదేవి మాల వేసినటువంటి స్వాములు పలువురు భక్తులు అగ్నిగుండాల తొక్కి తమ భక్తిని చాటుకున్నారు. ఈ అగ్నిగుండాలను చూసేందుకు గోగువారి గూడెం, గజలాపురం, పెద్దదేవలపల్లి, పూసలపాడు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందలాదిమంది భక్తులు తరలి వచ్చారు.



# సన్మార్గంలో నడిచేందుకు ఉత్సవాలు దోహదం

**- అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయం**
**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పండుగ ఉత్సవాలు యువతను సన్మార్గంలో నడిపేందుకు, ప్రజల మధ్య ఐఖ్యతను పెంచేందుకు దోహదపడతాయని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ,పరిసర గ్రామాల్లో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించి మండపాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఉత్సాహంగా జరుపుకున్నారని, అదే స్థాయిలో దసరా ఉత్సవాలు, జమ్మిపూజ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సవాల నిర్వహణ బాధ్యతను యువత నిర్వర్తించడం అభినందనీయమని, గతంకంటే రెట్టింపు ఉత్సాహంతో గణేష్, దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు జరుపుతుండటం శుభ పరిణామం అన్నారు. పండుగ ఉత్సవాల్లో సంతోషంలో పేదలను భాగస్వాములగా చేయాలని, ఇందుకు ఉన్నత వర్గాలు ముందు వరుసలో నిలవాలని చెప్పారు. ఉత్సవాలు నిర్వహించడమే కాకుండా పేదల ఆకలి తీర్చేందుకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, ఎస్కే ఫహీమ్, యూసుఫ్, గడ్డం ప్రభాకర్, సతీష్‌బాబు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో ముందుండాలి



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం :** యువత క్రీడల్లో ముందుండాలని జిల్లా వారీ బాల్ అసోసియేష్ కార్యదర్శి కొమరం వెంకటనారాయణ అన్నారు. మండలపరిధిలోని అంజిపాక యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ యువత చదువులతో పాటు ఆటల్లో ముందుండాలన్నారు ఉద్యోగ అవకాశాలు క్రీడాకారులకు రెండు శాతం అవకాశం ఉందని, దానిని ఇప్పుడు 4 శాతానికి పెంచారని చెప్పారు. క్రీడల పట్ల మరింత ఆసక్తి పెంచుకుని జాతీయ స్థాయిలో రానించాలన్నారు. క్రీడలు మానసిక అల్లాసానికి, శారీర ధారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల సీనియర్ క్రీడాకారులుడు కుంజ తిరుపతిరావు, గ్రామస్తులు బొర్రా బాబూరావు, కుడుముల రాంబాబు, నాయకులు ఉబ్బ వేణు, ఉబ్బ చంటి, కే సురేష్, కుంజ వెంకటేష్, ఉయిక దశమిబాబు, రాజేష్, ఆనంద్, గ్రామయువత తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ఏన్కూరు :** నూతనంగా ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన గుగులోత్ లచ్చిరాం నాయక్ ను మంగళవారం రాయ మదారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. రైతుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. మునుముందు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎస్.కె నన్నే ఖాన్, గౌర్ ఖాన్, కొండా వెంకటేశ్వర్లు, కృష్ణారావు, నరసింహారావు, సత్తిరెడ్డి, మోహన్ రావు, శ్రీను, కృష్ణయ్య, జహంగీర్, జానీ, బాలాజీ, ఇమ్మడి వీరభద్రం, ముక్తి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**- ఎన్నికల సన్నాహక సమావేశంలో కలెక్టర్**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలో జరుగనున్న జెడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామ పంచాయితీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసిలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పి రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రిల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యుల్ ప్రకారం జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు రెండు దఫాలుగా, గ్రామ పంచాయితీ ఎన్నికలు మూడు దఫాలుగా నిర్వహిస్తారన్నారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తప్పకుండా పాటించాలని, ప్రజలను ప్రభావితం చేసే పోస్టర్లు, బ్యానర్లు, ఇతర రాతలు ఉంటే తొలగించాలని చెప్పారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఇఆర్ఓలు, నోడల్ అధికారులు, తహశిల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# ఘనంగా బొర్రా సుధాకర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వైరా :** వైరా మున్సిపాలిటీ పరిదిలో పాతబస్టాండ్ వద్దతెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సోదరుడు బొర్రా సుధాకర్ పుట్టినరోజు వేడులను బుధవారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో బొర్రా అభిమానులు కాంగ్రేస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేసి ఆనందాన్ని పండుకున్నారు. వైరాలో ప్రతిఒక్కరికి అండగా ఉంటు ఆదుకున్నాడని కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్ బోళ్ల గంగారావు, జిల్లా కాంగ్రేస్ నాయకులు మిట్టపల్లి నాగి, పర్సా రవి, టెలికాం మెంబర్ మచ్చా రామారావు, మార్కెట్ కమిటి డైరెక్టర్ చేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ, బొర్రా గొవిందరావు, యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్, నాళ్ల రమేష్, ఊరుకొండ శ్రీను, మచ్చా వెంకన్న, వీరంశెట్టి సీతారాములు, సయ్యద్ అన్వర్, ఉయ్యూరి నాగేశ్వరరావు, రేచర్ల నాగేశ్వరరావు, దార్న ఉపేందర్, పర్సా రామకృష్ణ, రేచర్ల రాముడు, కొండా రామకృష్ణ, రేచర్ల వెంకటేష్,పాలేటి నరసింహారావు, ఏదునూరి శ్రీను, గరిడేపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ఉగ్రరూపం

**3వ ప్రమాద హెచ్చరికకు చేరువలో వరద**
**- ప్రస్తుతం నీటి మట్టం 51 అడుగులు**
**- మూసుకుపోయిన రహదారులు**
**- అప్రమత్తం చేసిన అధికారులు**





**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాలుస్తోంది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా నదికి వరద పోటెత్తడంగా మంగళవారం కడపటి వార్తలు అందే సమయానికి భద్రాచలం వద్ద 51 అడుగుల వరద నమోదైంది. మరో రెండు అడుగులు పెరిగి 53 అడుగులకు చేరుకుంటే చివరిదైన మూడో ప్రమాదహెచ్చరిక జారీ చేయనున్నారు. ఇప్పటికే 48 అడుగుల దాటి ప్రవహిస్తుండటంతో రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. వరద మరి కొద్దిగా పెరిగి తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గోదావరికి వరద తాకిడి కారణంగా చర్ల, కూనవరం రహదార్లపైకి వరద నీరు వచ్చి చేరింది. గత మూడు మాసాకాలు గోదావరి తగ్గుతూ పెరుగుతూ దోబూచులాడుతోంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోదావరి వరద పరిస్థితి సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంతల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు వారికి కేటాయించి ప్రదేశాల్లో విధులు సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. గోదావరిలో భక్తులు స్నానాలకు వెళ్లరాదని, ప్రజలు, భక్తులు అధికారుల సూచనలు పాటించాలన్నారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలిపేందుకు కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామని, భద్రాచలం కంట్రోల్ రూం నెం.08743232444,7982219425, ఐటిడిఏ కార్యాలయం 08744241950, ఐటిడిఏ కార్యాలయం భద్రాచలం 7995268352 లకు సంప్రదించవచ్చని చెప్పారు. అదేవిధంగా కరకట్ట వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ వెంట తహశిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/వైరా :** వైరా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాద్యతలు చేపట్టిన బోళ్ల గంగారావును వైరా మున్సిపాలిటీ పరిదిలోని 12వ వార్డుకుచెందిన పలువురు రేచర్ల బ్రదర్స్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రామారావు, రేచర్ల విశ్వనాథం, పలువురు రేచర్ల బ్రదర్స్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటుతామని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలలో సిపిఎంతో కలిసొచ్చే శక్తులతో కలిసి పని చేస్తామని, లేదా ఒంటరిగానైనా ఎన్నికల బరిలోకి దిగుతామన్నారు. నిరంతరం ప్రజా సమస్యలై కొట్లాడే పార్టీ ఏదైనా ఉంది అంటే ఎర్ర జెండా సిపిఎం పార్టీ మాత్రమే అని అన్నారు. సిపిఎం పార్టీ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. సిపిఎం పోరాట ఫలితంగా పోడు భూములకు పట్టాలు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు సాధించిన ఘనత సిపిఎం పార్టీకే దక్కుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పోడియం వెంకటేశ్వర్లు, వూకంటి రవికుమార్, మాలోతు రావూజా, నిమ్మల మధు, పాయం అమల, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా తుమ్మలపల్లి సురేష్



**ప్రజాపక్షం/చంద్రుగొండ :** చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ తుమ్మలపల్లి సురేష్‌ను ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని, దీనిని గుర్తించి ఎంఎల్ఏ ఈ పదవిని ఇచ్చారన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పార్టీలు అందర్నీ సమన్వయం చేస్తూ ముందుకు వెళ్తానన్నారు. గెలుపే లక్ష్యంగా పార్టీ కోసం కష్టపడతానన్నారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించండి

### -రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జెడ్పిటిసి) ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు ఉన్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 కేంద్రాల్లో ఏర్పాటు చేశామని మండల గుర్తింపు ప్రకారం 20 జెడ్పిటిసిలు, 283 ఎంపిటిసిలు, 1580 ఎంపిటిసి పోలింగ్ స్టేషన్లు, 593 ఎంపిటిసి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు 40 జోనల్ అధికారులు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 16 ఎస్ఎస్‌టి టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై 10 నాటికి ఉన్న ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243 మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది మొత్తం 8,02,690 మందికి ఓటు వేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రక్రియ రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నామని ప్రతి విడతలో ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌కు అనుగుణంగా నామినేషన్ పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి వెంటనే అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిపివో ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని ఆందోళన

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట రాష్ట్రీయ సరిహద్దులోని నందమూరి కాలనీ వద్ద నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని కాలనీవాసులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయి నాలుగేళ్లు గడిచినా లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించకపోవడంతో నిరుపయోగంగా పడి ఉన్న ఇళ్లలో ఉండటానికి నీడలేని నిరుపేదలు ఆ ఇళ్లల్లో నివాసం ఉంటున్నారు. రెండు రోజులు క్రితం కొంతమందికి ఈ ఇళ్లు కేటాయిస్తూ అధికారులు ఉత్తర్వులు ఇవ్వడంతో ఎంపికైన లబ్ధిదారులు ఇళ్లు స్వాధీనం చేసుకోవడానికి రావడంతో అప్పటికే అనధికారికంగా ఉన్న వారు ఇళ్లు ఖాళీ చేసేది లేదని అడ్డం తిరగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. గ్రామ సభ పెట్టకుండా డ్రా తీయకుండా లబ్ధిదారులను ఎలా ఎంపిక చేశారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఒక్కరికి కూడా ఇళ్లు రాలేదని, వేరే ప్రాంతం వారికి ఇళ్లు ఎలా కేటాయించారని ఆందోళన చేపట్టారు. 400 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో నిరుపేదలను ఎంపిక చేసి ఈ ఇళ్లు కేటాయించామని, ప్రభుత్వం కేటాయించిన వారికి ఇళ్లు ఇవ్వాలని, ఏదైనా సమస్య ఉంటే ఫిర్యాదు చేయాలని ఆందోళన కారులకు అధికారులు సూచించారు. అనంతరం పోలీసుల సహకారంతో ఆందోళనను విరమింప చేసి కేటాయించిన వారికి ఇళ్లు అప్పగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఇతర అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.



# జడ్పిటిసి, ఎంపిపి రిజర్వేషన్లు ఇలా..

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడా అంటూ ఎదురుచూసిన రాజకీయ నాయకులకు ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన రిజర్వేషన్లు మింగుడు పడటం లేదు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరూ ఈసారి అవకాశం తమకు వస్తుందని ఎదురు చూడగా తీవ్ర నిరాశ ఎదురైంది. సత్తుపల్లి జెడ్పిటిసి గిరిజన మహిళలకు, వేంసూరు జడ్పిటీసీ బిసి జనరల్ కు కేటాయించినట్లు తెలిసింది. గతంలో జరిగిన ఎన్నికల్లో సత్తుపల్లి జనరల్ కేటాయించగా, వేంసూరు ఎస్సీ మహిళకు రిజర్వ్ చేశారు. ఎంపీపీల విషయంలో ముగ్గురు మహిళలకు స్థానాలు దక్కనున్నాయి. మిగతా రెండు ఎస్టీ జనరల్ కు దక్కనున్నాయి. సత్తుపల్లి ఎంపీపీ స్థానం ఎస్టీ జనరల్, వేంసూరు బీసీ మహిళకు కేటాయించారు. గతంలో సత్తుపల్లి జనరల్ కాగా వేంసూరు ఎస్సీకి కేటాయించారు.




### ఎంపిటిసిల రిజర్వేషన్లు...

సత్తుపల్లి మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా వీటికి కూడా రిజర్వేషన్లు కేటాయించినట్లు తెలిసింది. రామ గోవిందాపురం ఎంపీటీసీ ఎస్టీ మహిళ, కిష్టారం ఎస్.టి జనరల్, సిద్ధారం ఎస్టీ జనరల్, తుంబూరు ఎస్.సి జనరల్, బేతుపల్లి ఎస్సీ జనరల్, గంగారం ఎస్సీ మహిళ, కాకర్ల పల్లి బిసి జనరల్, రామానగరం బిసి మహిళ, బుగ్గపాడు బిసి జనరల్, రేజర్ల బిసి మహిళ, చెరుకుపల్లి ఓసి జనరల్, కిష్టాపురం ఎస్టీ జనరల్, రుద్రాక్షపల్లి, జనరల్ కు కేటాయించినట్లు తెలిసింది. ఇవే రిజర్వేషన్లు ప్రకటిస్తే జనరల్ అభ్యర్థులు ఎప్పటి నుంచో స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని ఆశతో ఎదురుచూస్తున్న వారికి నిరాశ ఎదురైంది.

# పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**ప్రజాపక్షం/ చింతకాని :** వ్యవసాయ పరిశోధన స్థానం మధిర శాస్త్రవేత్తలు మండల పరిధిలోని కోదుమూరులో పంట పొలాలను పరిశీలించారు. మంగళవారం ప్రధాన శాస్త్రవేత్త కె. రుక్మిణిదేవి, శాస్త్రవేత్త నాగ స్వాతి, కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ టి. సుచరితదేవి, శాస్త్రవేత్త ఫణిశ్రీ లు పంటల పొలాలను సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పత్తిలో తెగులు గమనించారు. దీని నివారణకు గాను మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్ల చుట్టూ నేల తడిచేలా పిచికారి చేయాలన్నారు. ఆల్టేరియా ఆకుమచ్చ తెగులు, కొమ్మ ఎండు తెగులు, సెర్కొస్పోర ఆకుమచ్చ తెగులు నివారణకు 2.5 గ్రాముల కార్బండజిమ్, మ్యాంకోజెట్ లేద ఆప్రాపికొనజోల్ మందును నీటిలోకలిపి పిచికారి చేయాలి. కాయకుళ్లు కూడా గమనించారు. ప్రస్తుతం కురిసిన అధిక వర్షాలకు మొక్కజొన్న పూర్తిగా కుళ్లి ఎండిపోయిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు మందుల పిచికారి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన దీపిక



**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్ మండలంలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన దళిత పోరాట నాయకులు మొండితోక అష్రఫ్ కూతురు మొండితోక దీపిక ఎంబిబిఎస్ సీటు సాధించింది. తెలంగాణ రాష్ట్ర 2వ కౌన్సింగ్‌లో భాగంగా మొండితోక దీపిక ఎంబిబిఎస్ సీటు సాధించటం పట్ల కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మొండితోక దీపిక ఎంపిబిఎస్ సీటు సాధించటం పట్ల పలువురు అభినందిస్తూ ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రజలకు వైద్య వృత్తిలో ఉన్నతమైన సేవలందించాలని ఆకాంక్షించారు.

# ప్రతీ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా కృషి చేయాలని ఎన్నికల మండల పరిశీలకులు రామూర్తి నాయక్ పిలుపునిచ్చారు. మండలంలోని కోరట్లగూడెం ఎంపీటీసీ పరిధిలోని ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం గ్రామాలలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధి పనులే అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఎన్నికలలో వ్యక్తిగత విబేదాలు వీడి, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, తమ్మినేని నవీన్, వెంకటరెడ్డి, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, బచ్చలకూరి నాగరాజు, వడ్డె జగన్, పులిమి వీరారెడ్డి, సైదయ్య, కొలికపొంగు సీతారాములు, కొచ్చేర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని పుల్లమ్మ, తురక పాపయ్య, మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపులపై దాడులు

### -తెప్పలు ధ్వంసం చేసిన అధికారులు -మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఇసుక ర్యాంపుల పై అధికారులు దాడులు చేశారు. మండలం లోని రామచంద్రాపురం ఏటి లో తెప్పల పై ఇసుకను తీసుకొచ్చి, ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు మూకుమ్మడి దాడులు చేశారు. మంగళవారం ఇసుక క్వారీల వద్ద కు తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాడులు చేశారు. అప్పటి కే ఇసుక ను లోడు చేస్తున్న మూడు ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకున్నారు. తెప్పలను రెవిన్యూ సిబ్బంది ధ్వంసం చేశారు. మూడు ట్రాక్టర్లను స్థానిక పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ దాడులో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధు, అల్లం రవికుమార్, జీపీవో లు రామదాసు, బాలరాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఇల్లెందులో దసరా జమ్మి వేడుకలు

### -ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య

### - హాజరు కానున్న సినీ ప్రముఖులు



**ప్రజాపక్షం/ఇల్లెందు:** మైసూర్‌ను తలపించేలా ప్రతీ ఏటా ఓ సాంప్రదాయంగా ఇల్లెందులో నిర్వహించే దసరా జమ్మి వేడుకలు ఈనెల 2వ తేదీన స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియేల్, పులి సైదులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మేరకు ఇల్లెందు పట్టణ దసరా జమ్మి వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారని, అందరిని అలరించేందుకు సినీ ప్రముఖులు హైపర్ ఆది, వినోద్, సన్ని, కెవ్వు కార్తీక్, గాయకులు సిగ్మా హాజరుకానున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దసరా జమ్మి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లెందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాణోత్ రాంబాబు, పట్టణ కార్యదర్శి మహమ్మద్ జాఫర్, నాయకులు ఎం.సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీను, జానీ, చెన్నూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు నేడు రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9:30నిమిషాలకు ముఖ్య కార్యకర్త సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ వస్తున్నారని, కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు హాజరుకావాలని కోరారు.

# ముచ్చటగా మూడు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు

**- తెలంగాణ వచ్చాక భద్రాద్రిలో తొలిసారి**
**- అశావాహుల్లో ఆనందం, నిరాశ**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో స్థానిక ఎన్నికల హడావిడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఆశావాహుల్లో ఆనందం వెల్లువిరుస్తుండగా, కొందరు నిరాశకు గురయ్యారు. జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయితీలకు మూడు విడతల్లో ముచ్చటగా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం చేస్తున్నారు. స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ అక్టోబర్ 9న ప్రారంభమైన నవంబర్ 9న ముగియనుంది. ఇందులో భాగంగా గ్రామపంచాయితీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరుపనుండగా రెండు విడతల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు జరుపనున్నారు.



### ముచ్చటగా మూడుసార్లు...

జిల్లా వ్యాప్తంగా ఉన్న 471 గ్రామపంచాయితీల గానూ 4168 వార్డుల్లో మూడు దఫాలుగా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం 4242 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. తొలి విడత ఎన్నికలు అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, కరకగూడెం, మణుగూరు, పినపాక మండలాల్లో అక్టోబర్ 17వ తేదిన నిర్వహించనుండగా, ఈ 8 మండలాలకు కలిపి 159 గ్రామపంచాయితీలు , 1436 వార్డులు ఉండగా 1510 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ములకలపల్లి, పాల్వంచ మండలాల్లో రెండో విడత ఎన్నికలు అక్టోబర్ 21న జరగనున్నాయి. 156 గ్రామపంచాయిలకు గానూ 1392 వార్డులు ఉన్నాయి, 1392 పోలింగ్ బూతుల్లో ఓటర్లు ఓట్లు వేయనున్నారు. ఇక మూడో విడతలో ఆళ్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీ దేవిపల్లి, సుజాతనగర్, ్ధజాతనగర్, ఇల్లెందు ఏడు మండలాల్లో అక్టోబర్ 25న ఎన్నికలు నిర్వహించనుండగా, 156 గ్రామ పంచాయితీల పరిధిలో 312 వార్డులు ఉండగా. మొత్తం 312 పోలీంగ్ బూత్‌లు సిద్ధం చేశారు. అదే విధంగా మండల, జిల్లా పరిషత్‌కు గానూ రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం తేదీలను ఖరారు చేసింది. మొదటి విడత ఎన్నికలు అక్టోబర్ 9వ తేదిన నిర్వహించేందుకు తేదీని ప్రకటించారు. భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం, ఆళ్లపల్లి, అశ్వాపురం, బూర్గంపాడు,గుండాల,కరకగూడెం,మణుగూరు, పినపాక, జూలురుపాడు మండలాల్లోని 206 గ్రామపంచాయితీల్లో గల 11 జెడ్పిటిసిలు, 113 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికల జరగనుంది. ఇందు కోసం 602 పోలీంగ్ బూతులు సిద్ధం చేశారు. అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట,చంద్రుగొండ, దమ్మపేట, ములకలపల్లి, చుంచుపల్లి, లక్ష్మీ దేవిపల్లి, పాల్వంచ, సుజాతనగర్, ్ధజాతనగర్, ఇల్లెందు మండలాల్లో రెండో దఫా ఎన్నికలు అక్టోబర్ 31న ఉండనున్నాయి. 11 జెడ్పిటిసిలు, 120 ఎంపిటిసీ స్థానాలు ఉన్న 265 గామపంచాయితీల్లో 669 బూతుల్లో ఓట్లు వేయనున్నారు. జిల్లావ్యాప్తంగా రెండు దఫల్లో 471 గ్రాంచాయితీలకు గానూ 22 జడ్పిటిసిలు, 233 ఎంపిటిసిలకు ఎన్నికల జరగనుండగా 1271 బూతులు ఇందు కోసం వినియోగించనున్నారు.

### భద్రాద్రిలో తొలిసారి...

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన తర్వాత తొలిసారిగా భద్రాచలంలో పరిషత్ ఎన్నికలతో పాటు పంచాయితీలకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన క్షణం నుండి ఇక్కడ ఎన్నికల కోలాహరం మొదలైంది. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీ భద్రాచలంలో బలా బలాలు తేల్చుకునేందుకు సిద్దమవుతున్నారు. మేజర్ గ్రామపంచాయితీగా ఉన్న భద్రాచలానికి ఆఖరి సారి రాష్ట్రవిభజనకు ముందు 2013లో ఎన్నికలు జరిగగా 2018తో పాలక వర్గం ముగిసింది. ఆఖరి సర్పంచ్‌గా భూక్యా స్వేత పనిచేశారు. ఈ సారి కూడా ఎస్టి జనరల్‌కే సీటు కేటాయించారు. ఇదిలా ఉండగా మొత్తం 20 వార్డులకు గానూ పది వార్డులు ఎస్టి జనరల్ మహిళలకు, మరో ఐదు జనరల్ విభాగంలో మహిళలకు, ఇంకో ఐదు జనరల్‌కు కేటాయించారు. అదే విధంగా భద్రాచలం మండల పరిషత్ ఎన్నికలు రాష్ట్ర విభజనకు ముందు 2014లో జరిగాయి. అప్పట్లో 13 ఎంపిటిసులు ఉండగా, ఇప్పుడు 14కు పెంచారు. జెడ్పిటిసి బిసి మహిళకు, ఎంపిపిని గిరిజన మహిళకు కేటాయించగా, 60 పోలింగ్ బూతుల్లో 20 వార్డుల ఎన్నికలు జరగనున్నాయి.

### ఆశా, నిరాశ...

స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఆశా వాహుల్లో ఆశలు చిగురించగా, మరి కొందరిలో నిరాశ అలుముకుంది. రాజకీయాలపై మక్కువ ఉన్న అనేక మంది యువత పోటీలో ఉందామనుకున్నప్పటికీ రిజర్వేషన్లు తారుమారు కావడంతో నోట్లో వెలగకాయ పడిన చందంగా ఉంది. ఇక రాజకీయ పార్టీలు మాత్రం రిజర్వేషన్ల ప్రకారం తమ అభ్యర్థులను రంగంలోనికి దింపనుండగా మరి కొన్ని చోట్ల బుజ్జగింపులు మొదలయ్యాయి.

# రూ. కోటి విలువైన గంజాయి పట్టివేత

**-ఒకరు రిమాండ్.. ముగ్గురు పరారీ**
**-వివరాలు వెల్లడించిన సిఐ సతీష్**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామ శివారు నందు సోమవారం బూర్గంపాడు ఎస్ఐ మేడ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి సుమారు కోటి 246,500లక్షల విలువల 24 కేజీల గంజాయిని కారుతో తరలిస్తుండగా పట్టుకొని ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయంపై సంబంధిత పాల్వంచ సిఐ సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతూరు నుండి హర్యానాకు హెచ్ఆర్ 33 బి 6330 కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి మోరంపల్లిబంజర్ గ్రామం వద్ద పట్టుకుని కారును స్వాధీనం చేసుకుని, నిందితుని వద్ద నుండి సుమారు 204.930 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. నిందితుడు హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్‌కుమార్ తన యజమాని అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం ఆంధ్రా రాష్ట్రం నుండి చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధానకార లఖన్, అంతాల్ అనే ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి కార్లు లోడ్ చేసుకుని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టున్నామని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు. మిగిలిన ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ మేడ ప్రసాద్, అదనపు ఎస్ఐ నాగబిక్షం, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి

**-ఎంఎల్ఏ జారే ఆదినారాయణ**



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో ఆయన అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులుగా సీనియర్ నాయకులను 9 మందిని సమన్వయ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేసి గెలిపించుకోవాలని తెలిపారు. ఎంపీపీ, జెడ్పిటిసి కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు. గెలుపే లక్ష్యంగా పని చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ పసుపులేటి వీరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు బోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, ఫజల్ బక్ష్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, నరసింహారావు, బుంగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చట్టానికే సవాల్‌గా ముక్కా..సుక్కా..!





**-సర్వత్రా ఇదే చర్చ**
**-అక్టోబర్ 2న ఏం చేద్దాం...?**
**-పోలీసులు కనికరిస్తారా...!**
**-రూల్ అమలు చేస్తారా...?**




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** దేశంలో ఉన్న 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల జీవన సంస్కృతి విధానంలో పండుగలు, పబ్బాలు, నోములు, వ్రతాలు తెలంగాణలో ఎన్నో వైవిధ్యమైన సంస్కృతి విధానాలు ఉంటాయి. అందులో రాష్ట్రంలోని 33 జిల్లాలలో పరిధిలో సద్దుల బతుకమ్మ, ఆ మరునాడు(అర్రెం తెల్లవారు)వచ్చే దసరా పండుగ అంటే సబ్బండ వర్గాలలో ఇంటిల్లిపాది ఎక్కడెక్కడో ఉన్న వారు ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు పోయినవారు. ఆ రెండు రోజులు ఉమ్మడి కుటుంబాలు కలిసేందుకు అన్నతమ్ముళ్లు, అక్కచెల్లెళ్లు, కూతుళ్లు, అల్లులు, బావలు, తోబుట్టువులు, కుటుంబంలోని అందరూ సరదగా, సంతోషంగా ఒక చోట జరుపుకునే దసరా పండుగ. తెలంగాణ రాష్ట్రంలో అల్లాటప్ప పండుగ కాదూ సుమా.... ఆ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో కోల్లు, గొర్రెల్లు, మేకలు కోసుకుని, దసరా పర్వదినాన్ని అత్యధిక శాతం కులాల వారు పండుగను ధూంధాంగా జరుపుకుంటారు. దీనికి తోడు కల్లు, బీరు, బ్రాండి, విస్కీ మద్యం తోడవడంతో దసరా పండుగ దశదిశలా దద్దిల్లిపోతుంది. ఇక్కడ ఈ సారి అది జరగకుండా చట్టానికే సవాల్‌గా అక్టోబర్ 2వ తేదీన విజయదశమి(దసరా) శాస్త్రపరంగా పర్వదినం రావడం, దీనికి తోడుగా భారత జాతిపిత మహాత్మగాంధీ జన్మదినం అక్టోబర్ 2వ తేదీ గురువారం కావడంతో..ఇక్కడ చట్టానికి ముక్క, చుక్క సవాల్‌గా మారింది. భారత ప్రభుత్వం అక్టోబర్ 2వ తేదీన శాంతి, స్వచ్ఛత, చేయుతతో జీవ హింసలేని పర్వదినంగా చట్టంలో రూపొందించి, అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతిని జాతీయ పండుగగా ప్రతియేట భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలలో పలుచోట్ల మన భారతీయులు మహాత్మగాంధీ జయంతిని ఘనంగా జరుపుకుంటారు. ఇక్కడ ఆ రోజు మద్యం షాపులు, బార్లు, మటన్ షాపులు, చికెన్ సెంటర్‌లు, అన్ని ప్రభుత్వ ఆదేశాలను సారంగా చట్టానికి లోబడి ప్రతియేడు మూసి ఉంచుతారు. ఈ యేడు దసరా పండుగ గాంధీ జయంతి ఏకకాలంలో కలిసి రావడంతో మందు బాబులు, మాంసాహారులు, అనేక కులాల వారు 2వ తేదీగురువారం ఎలా జరుపుకోవాలన్న చర్చల్లో గత నాలుగు రోజులుగా కొట్టుమిట్టాడుతున్నారు. దసరా పండుగను ఒక్కరోజు ముందు బుధవారం జరుపుకుంటారా...లేక మరో రోజు వెనక శుక్రవారం జరుపు కుంటారా...అన్న చర్చల్లో మందుబాబులు, మాంసహారులు మనిగి తేలుతున్నారు. వారు మాత్రే కాదు సుమా...ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతం ఈరెండోవ తేదీ నాడు ఏంచేయాలన్న డైలమాలో ఊగిసాలాడుతున్నారు. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు మాంసం అమ్మకాలు నిషేదం ఉండటంతో, చాటుగా, నేటుగా ఎక్కడ అమ్మకాలు జరపరాదు. నిబంధనలు అత్రికమిస్తే చట్ట ప్రకారంగా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు కేసులు నమోదు చేస్తారని జనం తర్జన, భర్జనలో మునిగితేలుతున్నారు. మరో వైపు తెలంగాణ సంస్కృతిలో భాగమైన దసరా నాడు ముక్క, చుక్కలేనిదే, ముద్ద దిగడం కష్టతరంగా మారిపోతుంది. ఇన్ని సందిగ్ధంల మధ్య మరి ఈ సారి ఆస్కారీ శాఖ, పోలీస్ శాఖలు ప్రజలను చూసి, చూడనట్లు వదిలివేస్తారా...లేదా చట్టంలోని నిబంధనలను అమలు చేస్తారా..చుద్దాం..ఏం జరుగుతుందో...మరి...!